LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఇన్స్ఫైర్ మయోపియా కేంద్రాన్ని ప్రారంభించిన శ్రీ ముఖేష్ కుమార్ మీనా, ఐఏఎస్

*ఆంధ్రప్రదేశ్ లోని మొట్టమొదటిది*

***ముఖ్యాంశాలు***

- దగ్గరి దృష్టి అనికూడా పిలువబడే మయోపియా పిల్లలు మరియు యువ వయోజనులలో దూరపు దృష్టి చెదరడానికి దారితీసే అత్యంత సాధారణ కంటి సంబంధిత సమస్య.
- మయోపియా నివారణ మరియు నియంత్రణకోసం మయోపియా నిరోధక చర్యలు ప్రారంభించకపోతే ప్రస్తుత డిజిటల్ పర్యావరణ వ్యవస్థ భారతదేశాన్ని మరియు ప్రపంచాన్ని మయోపియా అంటువ్యాధి అంచుకు తీసుకువచ్చింది.
- 2050 నాటికి ఇది ప్రపంచ జనాభాలో దాదాపు సగంమందిని ప్రభావితం చేస్తుందని అంచనా వేయబడింది. అదనంగా, 1 బిలియన్ ప్రజలలో మయోపియా సంబంధిత దృష్టి సమస్యలు రాగల ప్రమాదం ఉన్నది.
- ఇన్స్ఫైర్ (ఇండియా) ప్రై. లి. మద్దతుతో విజయవాడలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో విజయవాడ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలలో మయోపియా నివారణ మరియు నియంత్రణలకు ఇప్పుడు ఒక ప్రత్యేక మయోపియా క్లినిక్ ఉన్నది.
- ఈ సౌకర్యాన్ని ప్రధాన ఎన్నికల అధికారి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖకు ఈవో సెక్రెటరీ శ్రీ ముఖేష్ కుమార్ మీనా, ఐఏఎస్ ప్రారంభించారు.
- ఎల్విపిఇఐ ఇన్స్ఫైర్ మయోపియా కేంద్రం పిల్లలు మరియు యువ వయోజనులలో మయోపియా మొదలవడాన్ని నివారించడానికి మరియు దాని పురోగతిని తగ్గించడానికి సంపూర్ణ మరియు సాక్ష్య-ఆధారిత చికిత్సను అందించడానికి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉన్నది.
- విజయవాడలో మరియు ఆంధ్రప్రదేశ్ లోకూడా ఈ రకమైన సేవ మొట్టమొదటిది.

విజయవాడ తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ **కోడె వెంకటాద్రి చౌదరి (కెవిసి) ప్రాంగణం**లో ఇన్స్ఫైర్ (ఇండియా) ప్రై లి మద్దతుతో ఇప్పుడు ఒక ప్రత్యేక మయోపియా సౌకర్యం – **ఇన్స్ఫైర్ మయోపియా కేంద్రం** ఉన్నది. ఈ సౌకర్యాన్ని ప్రధాన ఎన్నికల అధికారి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖకు ఈవో సెక్రెటరీ శ్రీ ముఖేష్ కుమార్ మీనా, ఐఏఎస్ ప్రారంభించారు.

విజయవాడలో ప్రారంభించిన మయోపియా సేవ నగరంలో మరియు ఆంధ్రప్రదేశ్ లోకూడా ఈ రకమైన సేవలో మొట్టమొదటిది.

LVPEI

So that all may see

**L V Prasad Eye Institute**

దగ్గరి దృష్టి అనికూడా పిలువబడే మయోపియా, 21వ శతాబ్దంలో ఒక తీవ్రమైన సామాజిక ఆరోగ్య సమస్య. ఇది పిల్లలు మరియు యువ వయోజనులలో దూరపు దృష్టి చెదరడానికి దారితీసే అత్యంత సాధారణ కంటి సంబంధిత సమస్య. చిన్న వయస్సులో మయోపియా అభివృద్ధి చెందిన పిల్లలలో మయోపియా పురోగతి త్వరితంగా ఉంటుంది. వారికి సముచితమైన మయోపియా నియంత్రణ వ్యూహాలతో చికిత్స చేయడం చాలా ముఖ్యం.

మయోపియా నివారణ మరియు నియంత్రణకోసం మయోపియా నిరోధక చర్యలు తొందరగా ప్రారంభించకపోతే 2050 నాటికి ఇది ప్రపంచ జనాభాలో దాదాపు సగంమందిని (5 బిలియన్లు), భారతదేశంలోని నగర ప్రాంతాలలో నివసిస్తున్న 10 మంది పిల్లలలో 5గురిని ప్రభావితం చేస్తుందని అంచనా వేయబడింది. అదనంగా, ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ మయోపియా ఉన్నవారు చూపుపోవడానికి దారితీయగల మయోపియా సంబంధిత దృష్టి సమస్యల ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు.

"ప్రస్తుత డిజిటల్ పర్యావరణ వ్యవస్థ, ఎక్కువగా ఇంటిలోపల ఉండే జీవనశైలి, అతి దగ్గరి పనులలో (కాలక్షేపంకొరకు మరియు విద్యా మరియు వృత్తిపర శ్రేష్టతకై శ్రమకొరకు) మరియు పరిమిత ఆరుబయటి సమయం భారతదేశంలోని పిల్లలు మరియు యువ వయోజనులలో మయోపియా పెరుగుదలకు దారితీసింది. విజయవాడలోని ఎల్విపిఇఐ ఇన్ఫోర్ మయోపియా కేంద్రం అత్యావశ్యక సేవ. అత్యాధునిక సాంకేతికతతో కేంద్రం పిల్లలు మరియు యువ వయోజనులలో మయోపియా మొదలవడాన్ని నివారించడానికి మరియు దాని పురోగతిని తగ్గించడానికి సంపూర్ణ చికిత్సను అందిస్తున్నది," అన్నారు **డా పవన్ వెంకిచర్ల, అధిపతి, ఇన్ఫోర్ మయోపియా కేంద్రం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

"ఇన్ఫోర్ (ఇండియా) భాగస్వామ్యంతో 2020లో ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలో మొట్టమొదటి ప్రత్యేక మయోపియా క్లినిక్ ప్రారంభమయింది. విజయవాడ ప్రాంగణంలో ఈ నూతన సేవ ప్రారంభంతో ఈ భాగస్వామ్యం మరింత బలపడింది. కొనసాగుతున్న వారి మద్దతుకు మేము ఇన్ఫోర్ (ఇండియా) ప్రై లి కు మేము ఋణపడి ఉన్నాము," అనికూడా అన్నారు డా పవన్ వెంకిచర్ల.

"సమాజానికి తిరిగి ఇవ్వడానికి మరియు సమాజంలో జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయడానికి ఇన్ఫోర్లో మేము కట్టుబడి ఉన్నాము. మయోపియా వ్యక్తుల మరియు మొత్తంగా దేశం జీవన నాణ్యతను మరియు ఆర్థికారోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయగలదు. 21వ శతాబ్దపు ఈ తీవ్రమైన ప్రజారోగ్య సమస్యను పరిష్కరించడంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థతో భాగస్వామ్యం మాకెంతో ఆనందదాయకం," అన్నారు **కెవిస్ శామ్యూల్సన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఇన్ఫోర్ (ఇండియా) ప్రై లి.**

**మయోపియా కారణాలు**

- తల్లితండ్రులలో ఒకరికి లేదా ఇద్దరికీ మయోపియా ఉంటే, బిడ్డకు మయోపియా వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుంది.
- తక్కువ వెలుతురులో చదవడం
- దగ్గరి పనిని, ముఖ్యంగా చదివేవాటిని, ఫోన్ లేదా టాబ్లెట్ ను కళ్లకు దగ్గరగా అధిక సమయం పెట్టుకుని చేయడం
- ఆరుబయట తక్కువ సమయం ఉండటంకూడా మయోపియాను ప్రేరేపించగలదని ఇటీవలి పరిశోధనలు సూచిస్తున్నాయి.

**లక్షణాలు**

- పాఠశాలలో చివరి బెంచీనుంచి నల్లబల్ల/తెల్లబల్ల చూడలేకపోవడం
- పుస్తకాలు, టాబ్లెట్లు మరియు మొబైల్ ఫోన్లను ముఖానికి దగ్గరగా పెట్టుకోవడం
- వాహనం నడిపేటప్పుడు రోడ్డు సూచనలను చూడటంలో ఇబ్బంది
- టెలివిజన్లో ఏదైనా చూడటానికి చాలా దగ్గరగా కూర్చోవడం
- కంటినుంచి దూరంగా ఉన్నవి చదవడానికి లేదా వస్తువులను చూడటానికి కళ్ళు మెల్ల కావడం

మయోపియా నియంత్రణ చికిత్సకు అత్యంత సముచితమైన ఎంపికను సూచించే ముందు ఇన్స్పైర్ మయోపియా కేంద్రంలోని మయోపియా సంరక్షణ బృందం రోగిని క్షుణ్ణంగా మూల్యాంకనం చేస్తారు. మయోపియా పురోగతిని మందగించడంలో సామర్ధ్యాన్ని చూపించే సాక్ష్య-ఆధారిత చికిత్సలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నందున, పర్యావరణ, ఆప్టికల్ మరియు ఔషధశాస్త్ర సంబంధిత మయోపియా నియంత్రణ వ్యూహాలను కేంద్రం మరింత వ్యక్తిగతీకరించిన పద్ధతిలో నిర్దేశిస్తుంది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం –

L V Prasad Eye Institute

నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

**కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం:** విజయవాడ తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం విజయవాడ మరియు దాని పరిసర ప్రాంతాలలోని ప్రజలకు సమగ్ర ఆధునిక తృతీయశ్రేణి నేత్ర సంరక్షణా సేవలను అందజేస్తున్నది. 2011 సంవత్సరంలో స్థాపించబడిన ఈ కేంద్రం ఎల్విపిఇఐ మూడవ తృతీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రం. కేంద్రం 600,000 కు పైగా ఔట్ పేషంట్ పరీక్షలు మరియు 62,218 శస్త్రచికిత్సలు చేసింది. ఇందులో 36% పరీక్షలు మరియు 53% శస్త్రచికిత్సలు ఉచితంగా చేయబడ్డాయి.

**ఇన్ఫోర్:** ఇన్ఫోర్ పరిశ్రమ నిర్దిష్ట మార్కెట్లలోని కంపెనీలకు వ్యాపార క్లౌడ్ సాఫ్ట్ వేర్ ఉత్పత్తులలో ఒక గ్లోబల్ లీడర్. ఇన్ఫోర్ క్లౌడ్‌లో పూర్తి పరిశ్రమ పరంపరలను నిర్మిస్తుంది మరియు వినియోగదారుల అనుభవానికి మొదటి స్థానం ఇచ్చే సాంకేతికతను సమర్ధవంతంగా అమలుచేస్తుంది, డేటా సైన్స్‌ను ప్రభావితం చేస్తుంది మరియు ఇప్పటికే ఉన్న ప్రక్రియలలో సులభంగా కలిసిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలు మార్కెట్ అంతరాయాలను అధిగమించడానికి మరియు వ్యాపార వ్యాప్త డిజిటల్ పరివర్తనను సాధించడానికి ఇన్ఫోర్‌పై ఆధారపడతాయి. ఇన్ఫోర్ కు 68,000 ఖాతాదారులు, 168 కార్యాలయాలు, 176 ఉత్పత్తులు, భారతదేశంలో 900+ ఖాతాదారులు ఉన్నారు.